Process Safety Beacon
Messages for Manufacturing Personnel
www.aiche.org/ccps/process-safety-beacon

An AIChE Technology Alliance CCPS Center for Chemical Process Safety
aiche.org/ccps

This issue sponsored by
ioMosaic® Minimizing risk. Maximizing potential.®
www.iomosaic.com

# 20వ వార్షికోత్సవ శుభాభినందనలు – ప్రోసెస్స్ సేఫ్టీ బికాన్

**నవంబరు 2021**




*Figure 1 Process Safety Beacons across 20 years*

ఇరవై ఏళ్ళ క్రితం కొంత మంది సి.సి.పి.ఎస్. కంపెనీల మెంబర్లు కలుసుకుని, భద్రతను వ్యాప్తి చేసేందుకు సరియైన సాధనం కావాలని గుర్తించారు. ఈ సాధనం ఫ్రంట్ లైన్ ఉద్యోగుల కోసం రూపొందించబడినది. ముఖ్యంగా ఆపరేషన్స్ మరియు నిర్వహణ సిబ్బంది కొరకు. ఆ ఆలోచనే ఈ భద్రతా బికాన్ రూపకల్పనకు దారి తీసింది. నవంబరు 2001 సంవత్సరంలో మొదటి బికాన్ విడుదలైనది, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 30,000 మందికి ఈ–మెయిల్స్ ద్వారా అందించడం జరుగుతోంది. చదివే వీక్షకుల సంఖ్య వంద నుండి 1 మిలియన్‌కు చేరుకున్నది.

బికాన్ ఫ్రంట్ లైన్ ఉద్యోగులు చదువుకోవడానికి, వారి మధ్య సమాచారము పంచుకోవడానికి, బులెటిన్ బోర్డులలో పెట్టుకోవడానికి, టూల్ బాక్స్ మీటింగులలో భద్రతా ప్రమాణాల చర్యలలో ఉద్యోగులకు భద్రతపై అవగాహన పెంచుకోవడానికి నిర్దేశించబడినది.

గత 20 సంవత్సరాల చరిత్రలో 200 బికాన్లు ప్రచురితమైనాయి. వాటినన్నింటినీ ప్రోసెస్స్ సేఫ్టీ బికాన్ ఆర్చివ్ ద్వారా తిలకించవచ్చును.
https://www.aiche.org/ccps/resources/process-safety-beacon/archives

## మీకు తెలుసా?

- ప్రోసెస్స్ సేఫ్టీ బికాన్ అత్యంత ఎక్కువ మంది చదివే ఎ.ఐ.సి.హెచ్.ఇ. పబ్లికేషన్స్ ప్రపంచ వ్యాప్తంగా 1 మిలియన్ రీడర్స్ దీనిని చదువుతారు.
- ప్రతీ నెలా రూపకల్పన చేసే బికాన్ ఒక కమిటీ అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన పిదప, సరియైన ఉద్యోగులకు అందవలసిన సమాచారాన్ని పొందుపరుస్తారు. 20 సంవత్సరాలుగా ఈ కమిటీ చేసే కృషిని ఎంతైనా అభినందించాలి.
- బికాన్‌ను అనువాదం చేసేవారు అకుంఠిత దీక్షతో ఎంతో సమయాన్ని వ్యయ ప్రయాసలను వినియోగించి ప్రపంచ వ్యాప్తంగా 40 భాషలలోకి తర్జుమా చేస్తున్నారు – ట్రాన్స్‌లేటర్లు.
- బికాన్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం : ఈ క్రింది లింక్‌ను అనుసరించండి. https://aiche.informz.net/AICHE/pages/Beacon_Subscribe_Page
- బికాన్ గురించి కాపీ చెయ్యడానికి, షేర్ చెయ్యడానికి అనుమతించడమే కాకుండా దానిని ప్రోత్సహిస్తారు కూడా.
- బికాన్‌లో సోదాహరణంగా ప్రమాదాలకు దారి తీసిన కారణాలను విశ్లేషిస్తారు. వాటితో పాటుగా ప్రమాదానికి గల ఇతర కారణాలు కూడా ఉండే ఆస్కారం గురించి తెలియచేస్తుంది.

## మీరు ఏమి చెయ్యాలి?

- మీ టీమ్స్ మెంబర్స్‌తో బికాన్ పై చర్చించండి, బికాన్‌లోని ముఖ్యమైన ఐడియాలు మీ ఆపరేషన్స్‌కు ఎలా అన్వయమవుతాయో తెలుసుకోండి.
- బికాన్ చదివి మిమ్మల్ని మీరు ఈ క్రింది ప్రశ్నలు వేసుకోండి.
  - ఇటువంటి సంఘటన మా ప్లాంటు నందు / మా ఏరియాలో జరిగే ఆస్కారం ఉన్నదా?
  - మనం ఎటువంటి భద్రతా నియమాలను అనుసరించి, అటువంటి ప్రమాదాలను ఎలా అరికట్టాలి?
  - రక్షణ కవచాలు / వ్యవస్థ సరియైన కండీషన్‌లో ఉన్నదా?
- బికాన్ చదవండి, చదివించండి, షేర్ చెయ్యండి.
- మీ దగ్గర బికాన్‌కు అనువైన మెటీరియల్ ఉన్నట్లయితే ఈ చిరునామాకు ఈ–మెయిల్ చెయ్యండి: ccps_beacon@aiche.org

**బికాన్ 20వ వార్షికోత్సవం – భద్రతా పాఠాలను పంచడం మొదలై నేటికి 20 సంవత్సరాలు**

©AIChE 2021. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.